కథ

# కె.వాసవదత్త రమణ

# బంధం

"నువ్వేం బాధపడకు అమ్మా! మైథిలితో నే మాట్లాడుతాగా!" అనునయంగా అన్నాడు శ్రీరాం.

కొడుకుకేసి ఆందోళనగా చూస్తూ రాజ్యలక్ష్మి "వద్దురా! మళ్లీ మీ ఇద్దరిమధ్య లేనిపోని తగువులు. నాన్నగారు బాధపడేటప్పటికి నేనే ఓర్చుకోలేక నీతో అనేశాను"

"అమ్మా! నాన్నగారు, పరంధామయ్య బాబాయి అందరూ ఫ్రెండ్స్ అలా హాలులో, సోఫాలో కూర్చుని మాట్లాడుతూంటే మైథిలి పక్కనే నైటీలో బాసింపట్టు వేసుకుని ఫోను వళ్లో పెట్టుకుని మాట్లాడుతుంటే నాన్నగారు బాధపడటం సహజమే కదా!"

"పోనీలే చిన్నపిల్ల. తనకీ మన ఇంటి పద్ధతులు అలవాటు అవ్వాలి కదా! అయినా ఇంకా మీ పెళ్లయి రెండు నెలలు కూడా కాలేదు" అంటూ లేచింది రాజ్యలక్ష్మి. వంటింట్లోకి వెళుతున్న తల్లి కేసి సాలోచనగా చూస్తుండిపోయాడు శ్రీరాం.

ooo

"హాయ్ శ్రీ! వేగంగా వచ్చి ఒళ్లో కూర్చున్నంత హడావుడిగా అతని పక్కనే కూలబడింది మైథిలి.

"ఎక్కడికెళ్లావు మైథిలి" పింక్ రంగు చీర, మ్యాచింగ్ జాకెట్టు, చెవులకు తమాషాగా ఊగుతున్న ఇయర్ రింగ్స్, మెళ్లో పచ్చటి పసుపుతాడు, చేతులకు బంగారుగాజులు, ఎగురుతున్న జుట్టుతో చాలా అందంగా ఉంది మైథిలి.

"షాపింగ్‌కి వెళ్లాను శ్రీ! మమ్మీని చూడాలనిపించింది, అంతే! వెంటనే అటు నుంచి అటే వెళ్లిపోయాను" చక్రాల్లాంటి కళ్లను ఇటు అటు తిప్పుతూ అంది మైథిలి.

"అన్నట్టు శ్రీ! అమ్మ ఇవాళ పొద్దునే సెనగపప్పు కొబ్బరికూర చేసి, ఉల్లిపాయ పులుసు పెట్టిందట! పొద్దుట్నుంచి ఎన్నోసార్లు నన్ను తలుచుకుందట. "అయ్యో! మైథిలికి కూర, పులుసు ఎంతిష్టమో! కూరయితే ప్లేటులో పెట్టుకుని ఉత్తదే తినేస్తుంది" అని అనుకుంటుంటే సడెన్‌గా సర్‌ప్రైజ్‌గా నేనే వెళ్లాను. ఇక ఎంత సంతోషపడిందో, నేను మాటల్లో చెప్పలేను శ్రీరాం."

"మైథిలీ నన్ను పేరుపెట్టి పిలవద్దని చెప్పానా! మన బెడ్‌రూమ్‌లో అయితే మన ఇష్టం కానీ, బైట మటుకు పేరు పెట్టి పిలవకు" చిరాగ్గా అన్నాడతను.

ఫక్కుమని నవ్వేసింది మైథిలి.

"శ్రీరాం! ఇంత చక్కటి పేరు పెట్టుకుని శ్రీవారు, ఏవండీ, స్వామి అని పిలవనా భర్తగారు!" ఇంకా నవ్వుతూనే ఉంది.

"మైథిలి స్టాపిట్! ప్రతీది మరీ అంత లైటుగా తీసుకుంటే ఎలా! కొంచెం ఇక్కడి ఇంటి పరిస్థితి కూడా గమనించి నడుచుకోవాలి కదా! పొద్దున్న నాన్నగారు హాలులో ఇక్కడ సోఫాలో కూర్చుని అందరితో మాట్లాడుతుంటే కాళ్లు పైకి పెట్టుకుని కూర్చుని ఫోనులో బిగ్గరగా మాట్లాడావట! అలాగే ఇప్పుడు మీ అమ్మగారింటికి సడెన్‌గా బయలుదేరి వెళ్లావు. కనీసం ఎక్కడికి వెళుతున్నావో అదయినా అమ్మకి చెప్పి వెళ్తావా అంటే ఊహూ అదీ లేదు. పోనీ వెళ్లాక అయినా ఫోన్ చేయాలి కదా! అదీ చేయవు. ఎందుకిలా బిహేవ్ చేస్తున్నావు? నీ పద్ధతేం బాగాలేదు" గట్టిగా అన్నాడు శ్రీరాం.

మైథిలి ముఖం చిన్నబోయింది. అప్పటివరకు తుళ్లుతూ, నవ్వుతూ మాట్లాడుతున్నదల్లా ముడుచుకుపోయిన కలువలా అయిపోయింది.

తలెత్తి గట్టిగా ఏదో అనబోయి, అంతలో ఆ మాటల్ని దిగమింగుకుంటూ గిర్రుక్కున వెనక్కి తిరిగి బెడ్‌రూమ్‌లోకి వెళ్లి తలుపు దగ్గరగా వేసుకుంది. తలుపు దడేలున తోసుకుంటూ వెనకే, లోపలికెళ్లాడు శ్రీరాం.

తలుపు చప్పుడుకి చివ్వున వెనక్కి తిరిగి-

"శ్రీ! కాళ్లు కింద పెట్టావు, పైన పెట్టావు, నైటీ వేసుకున్నావు?, మీ ఇంటికి చెప్పి వెళ్లలేదు! ఐ హేటిట్! ఇదంతా స్టుపిడిటీ! నన్ను, నా స్వేచ్ఛని ప్రశ్నించే హక్కు మీకెవ్వరికీ నేనివ్వలేదు. అంతేకాదు! మీ అమ్మకి, నాన్నకి అందరికీ చెప్పు నన్నిలా ఆంక్షలు పెడితే ఎట్టి పరిస్థితులలోనూ సహించేది లేదని! నువ్వు చెప్పలేనంటావా రేపు పొద్దున్న నేనే వాళ్ల ముఖం మీద చెబుతాను" ఆవేశంలో అపరకాళిలా నిప్పులు కక్కుతూ అంది.

"షటప్ మైథిలి, అంతకాని మాట నిన్ను ఎవరేం అన్నారు? మా ఇంటి పద్ధతి తెలుసుకుని మసులుకుంటే, అందరూ ప్రశాంతంగా ఉంటాం. లేకపోతే మన కాపురం చేసేది ఈ గదిలో కాదు నడిరోడ్డు మీదే" అది గ్రహించుకుంటే ఇద్దరికీ మంచిది. ముందు అది అర్థం చేసుకో!"

"నేను కాదు అర్థం చేసుకోవాల్సింది. ముందు నువ్వు...?" కోపంగా అంది మైథిలి.

"అలా అయితే నాతో కష్టం మైథిలి" విసురుగా బయటకు వచ్చి బైక్ స్టార్టు చేసుకుని వెళ్లిపోయాడు శ్రీరాం.

అతని బిహేవియర్‌కి దుఃఖం తన్నుకురాగా మంచం మీద పడుకుని మైథిలి చాలాసేపు ఏడ్చేసింది.

"అయ్యో! పెళ్లై రెండు నెలలు కాలేదు. అప్పుడే మామధ్య ఇన్ని అపార్థాలా! అయినా శ్రీరాం స్వతహాగా మంచివాడే, కానీ వాళ్ల అమ్మా, నాన్న అంతా ఎక్కిస్తున్నారేమో! కానీ వాళ్లు, పైకి మంచి వాళ్లలాగే ఉన్నారు. అనవసరంగా పెళ్లి చేసుకున్నాను. హాయిగా అమ్మ కమ్మగా అన్నం వండి పెడుతుంటే, చెల్లాయిలతో కబుర్లు చెప్పుకుంటూ, సరదాగా గడిచిపోయింది లైఫ్ ఇంతవరకు. అనవసరంగా ఈ రొంపిలో పడ్డాను" శ్రీరాంలో చాలా మార్పు కనపడుతోంది. ఇది ఎటువైపుకి దారి తీస్తుందో!"

రాజ్యలక్ష్మి గుమ్మం దగ్గర నిలబడి రెండుసార్లు భోజనానికి పిలిచింది. మైథిలి ఏం జవాబు చెప్పలేదు. రాజ్యలక్ష్మి నిట్టూర్చి, భర్తకి పెట్టి, తాను తినేసి టేబుల్ మీద అన్నీ పెట్టి వెళ్లి పడుకుంది.

రాత్రి పదకొండు దాటాక వచ్చాడు శ్రీరాం. ఏడ్చి ఉబ్బిపోయిన కళ్లతో ఉన్న మైథిలి ముఖం చూడగానే అతనికి చాలా గిల్టీగా అనిపించింది.

ఫ్రెషప్ అయి తెల్లటి లాల్చీ వేసుకుని వచ్చాడు. ముడుచుకు పడుకున్న భార్యని చూడగానే అతనికి జాలనిపించింది. "మైథిలీ!" మృదువుగా పిలిచాడు. వెంటనే అటువైపు తిరిగి పడుకుంది చిన్నపిల్లలా తన అలక చూసి అతనికి నవ్వు వచ్చింది. ఆమెని బలవంతాన లేపి కూర్చోపెట్టి, చూపుడు వేలితో తన గెడ్డాన్ని

మైత్రి కళ్లలోకి చూస్తూ ''సారీరా!'' అన్నాడు.

చప్పున అతని గుండెలో తల దాల్చుకుంది. పూల మాల లాంటి తన చేతులతో అతన్ని చుట్టేస్తూ. ''ఎప్పుడయినా నామీద కోపం వస్తే, నన్ను తిట్టాలి, నాతో దెబ్బలాడాలి, అంతే కానీ ఇంట్లోంచి వెళ్లిపోతావా! నన్ను నా మానాన వదిలేసి. ఇందుకేనా నన్ను పెళ్లి చేసుకుంది. అటు చూస్తే, మీవాళ్లు నన్ను అస్సలు కలుపుకోరు, ఏంటో వేరుగా చూస్తారు, ఇప్పుడు నువ్వు కూడా వాళ్లలో చేరితే, నాకెంత ఒంటరి ఫీలింగ్ కలిగిందో తెలుసా!''

''మైథిలి! ప్లీజ్ వదిలేయ్!'' ఆమెని దగ్గరగా పొదువుకుంటూ అన్నాడు.

మైథిలి చాలా ఫాస్ట్ గర్ల్! అమ్మా వాళ్లు సంప్రదాయం, కట్టుబాట్లు మధ్య గిరి గీసుకుని ఉన్నారు. ఎవరి వైపు వాదనలు వాళ్లవి కర్రెక్టే! కానీ తను ఎలా బిహేవ్ చేయాలి అన్నది అతనికి అర్థం కాలేదు.

కానీ, త్వరలోనే అతనికి తెలిసి వచ్చింది. తను సరిగా వాళ్లమధ్య బ్యాలెన్స్ చేయలేకపోతున్నానని! వాళ్ల మధ్య అనుబంధాన్ని పెంచలేకపోతున్నానని. దీంతో ఇద్దరిమధ్య కమ్యూనికేషన్ గ్యాప్ పెరిగింది.

ooo

ఇంటి ముందు పార్కు చేసిన కొత్త హోండా యాక్టివ్‌ని చూసి ఆశ్చర్యంగా లోపలికి వచ్చాడు శ్రీరాం.

''మా డాడీ నాకు ప్రెజెంట్ చేశారు'' వెలిగిపోతున్న ముఖంతో ఎదురు వస్తూ అంది మైథిలి.

''మీ డాడీకేం పనిలేదు. ఇప్పుడివన్నీ ఎందుకు'' చిరాగ్గా అన్నాడు.

ఒక్క క్షణంలో ఆమె సంతోషమంతా ఆవిరైపోయింది.

ఆమె కోపం నషాళానికి అంటింది. ''అసలు నాకర్థం కాదు, ఇందులో నీకు వచ్చిన నష్టమేమిటి? డాడీకి ఇష్టమై నాకు కొనిచ్చాడు. మధ్యలో నీ బాధేమిటి'' గయ్యిమంటూ లేచింది.

''అంతా నీ ఇష్టమూ, మీ నాన్న ఇష్టమేనా! అసలు నాకర్థం కాదు. అంతా మీకు నచ్చింది చేసుకుంటూ పోవడమేనా. కనీసం కొనే ముందు, నాకు, మా వాళ్లకు చెప్పాల్సిన అవసరం లేదా. ఐనా అంత నీకు కొనుక్కోవాలని ఉంటే నేను కొనివ్వలేనా? వాళ్లెందుకు ఇవ్వడం?'' ఆవేశంగా అన్నాడు శ్రీరాం.

''ఛీ! ఛీ! శ్రీరాం నువ్విలాంటి వాడివనుకోలేదు. మరీ ఇన్ని ఆంక్షలా? డాడీ నలభై వేలు పైన పెట్టి ఎంతో సరదా పడి కొన్నారు. నీకయితే అసలు సరదా లేదు. ప్రతీదానికీ ఆరాలే! నిన్న కొన్నారా! ఇవ్వాళ కొన్నారా! నాకు చెప్పలేదే! నేను బేరం చేసేవాడినే కదా! మా అమ్మా నాన్నకి చెప్పావా! వాళ్లకు మొక్కావా! ఇలా సాగదీసుకోవడానికి అసలు అంతే లేదు! చిన్న మనుషులు, చిన్న బుద్ధులు!'' విసురుగా అనేసింది మైథిలి.



ఆమె మాటలకు అతను తట్టుకోలేకపోయాడు. వెంటనే ఆమె చెంప చెళ్లుమనిపించాడు శ్రీరాం.

''నోర్ముయ్! ఎక్కువ మాట్లాడావో ఊరుకునేది లేదు. అయినా ఆడదానికి మరీ అంత అహంకారం పనికి రాదు... నీ లిమిట్స్ నీకున్నాయి. అవి దాటావో నీకీ ఇంట్లోనే స్థానం ఉండదు. జాగ్రత్త! మరీ నన్ను, నా వాళ్లని చాతకానివాళ్లలా జమ కడుతున్నావే ఇక నుంచి అతిగా వాగినా, నీ సొంత నిర్ణయాలు తీసుకున్నా, నేను సహించేది లేదు''

నిప్పులు కక్కాడు శ్రీరాం.

ఆ చెంపదెబ్బకు నిశ్చేష్టురాలైయింది మైథిలి. ఆమె కళ్లు బైర్లు కమ్మినట్టయ్యాయి. అప్పటివరకు లోపల ఉండి అంతా వింటున్న రాజ్యలక్ష్మి ఇక కలగజేసుకోకుండా ఉండలేకపోయింది.

గబగబా హాలులోకి వచ్చి ''శ్రీరాం ఏమిట్రా ఇది. నీకు మతిగాని పోయిందా ఏమిటి? ఏమటి మైథిలి మీద నీ అఘాయిత్యం! అంత చేయి చేసుకోవాల్సినంత అవసరం ఏమిటి?'' కోపంగా అంది.

అంతే! తోక తొక్కిన త్రాచులా లేచింది మైథిలి.

''బేష్! ఈ సీన్ చాలా బాగుంది! తల్లీ కొడుకులు కలిసి ఎంత అందంగా నాటకమాడుతున్నారు. ఏవండీ అత్తయ్యగారు! ఇప్పుడు మీ కడుపుమంట చల్లారిందా! పైకి మటుకు ఎంత తీయగా మాట్లాడుతున్నారు. మిస్టర్ శ్రీరాం! హాయిగా మీ అమ్మ పెట్టింది తిని, పడుకోక అసలు నీకు పెళ్లెందుకు చెప్పు. ఇక నీకు నాకు రాం రాం! నీ మాటలు, నీ ప్రవర్తన, అన్ని ఐ హేటిట్! గుడ్ బై!'' ఏడుస్తూ విసురుగా బైటకి వచ్చి బైక్ స్టార్ట్ చేసుకుని రివ్వున వెళ్లిపోయింది ఇంట్లోంచి.

ఈ హఠాత్ పరిణామానికి తల్లీ కొడుకులు నిర్ఘాంతపోయారు! అప్పుడే లోపలికి వస్తున్న భర్త వంక ఆందోళనగా చూసింది రాజ్యలక్ష్మి!

''శ్రీరాం! నేనన్నీ విన్నాను, నువ్వు చాలా పొరపాటు పనిచేశావు! ఆడదానిపై చేయి చేసుకోవడం చాలా హీనమైన పని! వెళ్లు, ముందు మైథిలి ఎటు వెళ్లిందో చూడు!'' గోపాలరావు ఆదుర్దాగా అన్నాడు!

''లేదు నాన్నగారు! నా కాళ్ల మీద పడినా కూడా ఇక నేను మైథిలీతో కాపురం చేసేదే లేదు. తనతో చాలా విసిగిపోయాను! ప్రతీక్షణం నా బతుకు నరకమైపోయింది. ఇంత పొగరు, అహంకారం ఉన్న తనతో కలిసి సంసారం చేయటం ఇక నా వల్ల కాదు!'' మైథిలి వదిలేసి వెళ్లిపోయిందన్న అవమానంతో, ఆవేశంలో శ్రీరాం రగిలిపోతూ అన్నాడు.

○○○

రోజులు, నెలలుగా మారుతున్నాయి. అగాధాలు ఇంకా పెరుగుతున్నాయి. గొడవ జరిగిన మర్నాడే మైథిలి తమ్ముడు వచ్చి మైథిలి సామానంతా తీసుకొని వెళ్లాడు. దాంతో శ్రీరాంకి ఇంకా కోపం ముంచుకు వచ్చేసింది. ఆమె తరఫున ఎవరు కూడా వచ్చి శ్రీరాంతో మాట్లాడలేదు. ఇంతలో దెబ్బమీద దెబ్బలాగ గోపాలరావుకి ట్రాన్స్‌ఫర్ అయ్యింది.

''అదేమిటి నాన్నగారు! ఇంక మీ సర్వీసు ఏడాదేగా ఉన్నది! ఇప్పుడు ట్రాన్స్‌ఫరేమిటి?'' ఆశ్చర్యంగా అన్నాడు శ్రీరాం.

''పోనీలేరా! ఇది అందరి మంచికే అనుకో! వచ్చే వారం జాయిన్ అవ్వాలి. అమ్మా, నేను కలిసి వెళ్లిపోతాం! ఇప్పటికయినా నువ్వు, మైథిలికి నెమ్మదిగా నచ్చచెప్పి ఇంటికి తెచ్చుకో! ఇద్దరూ పట్టుదలకు పోతే సంసారం ఏమయిపోయింది చెప్పు! కాపురం అన్నాక కొంచెం పట్టు విడుపు రెండూ ఉండాలి కదా!''

''అది నేనే అనుకోవాలా? మైథిలి కూడా అనుకోవాలా?''

''అలా అంటే ఎలారా? పోనీ నేను, నాన్నగారు వెళ్లి మైథిలితో మాట్లాడి వస్తాం! అలా అయితే తను ఒప్పుకుని మన ఇంటికి తిరిగి వస్తుందేమో!'' ఆశగా అంది రాజ్యలక్ష్మి!

''ఏమిటమ్మా నీ పిచ్చి! మైథిలికి కానీ, వాళ్ల అమ్మ, నాన్నకి కానీ కాపురం పోతోందన్న బెంగే లేదు. చక్కగా నిబ్బరంగా కూర్చుని ఉన్నారు. ఉండనీ! నాకేంటి, నేనూ హాయిగానే ఉన్నాను'' అన్నాడు శ్రీరాం కోపంగా!

రాజ్యలక్ష్మి ఇక తట్టుకోలేనట్టుగా, బెంగగా కొడుకుని పట్టుకుని ''ఇలా అయిందేమిట్రా నీ బ్రతుకు!'' అంటూ కన్నీరు పెట్టుకుంది.

○○○

''ఆంటీ!'' అంటూ అమెరికా నుంచి వచ్చిన శ్యామలను చుట్టేసింది మైథిలి! ఆమెని ఆప్యాయంగా హత్తుకుని, తల మీద ముద్దు పెట్టుకుంది శ్యామల.

''ఏమిటి వదినా, ఇండియా విశేషాలు'' అంటూ మైథిలిని పక్కగా కూర్చోబెట్టుకుంది శ్యామల.

''అంతా మామూలే!'' మైథిలి తల్లి కమల అంది!

''మైథిలి పెళ్లికే రాలేకపోయాను! ఇంతకీ మైథిలి ఎలా ఉంది, నీ కొత్త కాపురం? ఏరి మీ హబ్బీ'' నవ్వుతూ అడిగింది శ్యామల.

తన కళ్లలో సిగ్గులు ఒలుకుతాయనుకున్న శ్యామలకు, చిన్నపోయిన ముఖంతో మైథిలి గబగబా లోపలికి వెళ్లిపోవడం చూసి కలవరపడింది.

''ఏం చెప్పమంటావు శ్యామల! దానికి పెళ్లి అయింది. పెడాకులు అయ్యాయి! వాళ్ల అత్తవారింటి పద్ధతులు వేరు! మనవి వేరు! అయినా, నీకు తెలుసుగా, మైథిలి ముందు నుంచి చాలా ఫాస్ట్! కొన్నాళ్ల వరకు ఒకళ్లనొకళ్లు అర్థం చేసుకునేవరకు, నువ్వే సర్దుకోవాలి అంటే అస్సలు వినదు! మొండి పట్టుదల పట్టి కొండెక్కి కూర్చుంది. మమ్మల్ని వెళ్లి మాట్లాడనివ్వదు! గట్టిగా ఏదన్నా అన్నామో, ఇల్లు వదిలిపోతానంటుంది'' అంటూ కళ్లొత్తుకుంటూ జరిగిన గొడవలు, విషయాలు అన్నీ చెప్పింది కమల ఆడపడుచుకి, బాధపడుతూ!


○○○

''మైథిలి! అమ్మ విషయం అంతా చెప్పింది! నువ్వు చేసిన పనిని నేను చాలా హర్షిస్తున్నాను'' మర్నాడు సాయంత్రం మైథిలి పక్కన బయట లానులో కూర్చుంటూ అంది శ్యామల! అపనమ్మకంగా ఆమె వంక చూసింది మైథిలి.

''నిజం మైథిలి! ఆడదాని స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను అణచడా

## సిక్స్ ప్యాక్ క్రేజ్

**తాజాగా సినిమాల్లో సిక్స్ ప్యాక్ అబ్స్ అనేది ఓ ఆకర్షణ అయిపోతోంది. హృతిక్, సల్మాన్ లాంటి హీరోలయితే ముందు నుంచీ ఇలా కనిపిస్తూ వస్తున్నారు. కానీ ఊహించని తారలు కూడా ఇలా కండప్రదర్శనలకి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్, సింగర్, యాక్టర్ హిమేష్ రేషమియా కూడా రాబోయే రెండు సినిమాల్లో 'సిక్స్‌ప్యాక్ అబ్స్'లో కనిపించబోతున్నాట్ట. కర్జ్, కజ్రారే అనే చిత్రాల్లో హిమేష్ ఇలా కనిపించే ప్రయత్నం చేస్తున్నాట్ట. ఈ చిత్రాల్లో డేంజరస్ యాక్షన్ సీన్లు కూడా చేస్తున్నాట్ట.**



నికి ప్రయత్నం చేసే ప్రతి మగాడ్ని చెప్పు తీసుకొని కొట్టాలి, అందుకే శ్రీరాంని అస్సలు వదలకూడదు. అతని మీద పోలీస్ కంప్లయింట్ ఇచ్చి, మన సత్తా ఏమిటో అతనికి చూపాలి.''

శ్యామల శ్రీరాం గురించి అంటున్న మాటలు మైథిలిని కొంత ఆనందపరిచినా, ఎక్కడో కొద్దిగా గుచ్చుకున్నాయి. మౌనంగా ఉన్న మైథిలిని గుచ్చి గుచ్చి చూసింది శ్యామల.

''మనం ఉమెన్స్ సెల్‌కి వెళదాం! శ్రీరాం మీద కంప్లైంట్ ఇచ్చి, పోలీసుల చేత అరెస్టు చేయిద్దాం! మీ అత్తగారిని, మామగారిని అందరినీ జైల్లో పెట్టించాలి, అప్పటికి కాని వాళ్లకి బుద్ధి రాదు!''

''వద్దు ఆంటీ! పోలీసులు, అరెస్టులు ఇవన్నీ ఎందుకు, వాళ్ల పాపాన వాళ్లే పోతారు'' వెంటనే చేత్తో వారిస్తూ గబగబా అంది మైథిలి.

''ఇప్పుడు కరెక్ట్ ఇండియన్‌లా మాట్లాడావు మైథిలీ! నీకు తెలుసా మన భారతీయులకున్న గొప్ప ఆయుధం 'క్షమ'. తప్పు చేసినవాడ్ని కూడా తేలిగ్గా క్షమించగలం మనం! ఆఖరికి మనకు హాని చేసేవాడికి కూడా మనం మంచే చేయాలని తపిస్తాం. వాడి పాపం అంతా వాడే అనుభవిస్తాడు అనుకుంటూ!''

''ఆంటీ! మరీ అంత లేదులే నాకు! శ్రీరాం నన్ను మెంటల్‌గా ఎంత బాధపెట్టాడో నీకు తెలియదు. నాకు అతని ఇంట్లో చిల్లిగవ్వ విలువ కూడా లేదు'' ఆవేశంగా అంది!

''ఒకే, నీకు శ్రీరాంకి పడలేదు! రైట్! మరి డైవర్స్‌కి అప్లై చేస్తావా!'' సూటిగా అడిగింది శ్యామల!

''నువ్వు అమెరికా అంత ఫాస్ట్‌గా ఆలోచిస్తున్నావు!'' 'డైవర్స్' అన్న మాటకి ఉలిక్కిపడుతూ అంది మైథిలి!

''మైథిలీ! సే 'యస్' ఆర్ నో' అంతే!'' చురుగ్గా చూస్తూ అంది శ్యామల.

''డైవర్స్, నో!''

''గుడ్! అంటే నీకు శ్రీరాంతో కలిసి ఉండటానికి మటుకు నీ మనస్సు ఒప్పుకోవడం లేదు! అంతేగా!''

''అంతే!'' స్థిరంగా అంది!

''అంటే, అతనికి అదర్ బ్యాడ్ హ్యాబిట్స్, తాగడం, తిరగడం...'' అర్థోక్తిగా ఆపింది శ్యామల.

''ఛ ఆంటీ! శ్రీరాం అలాంటివాడు కాదు!'' చప్పున అంది!

''అంటే, అతని అమ్మా వాళ్ల ప్రభావం వల్ల నీ కాపురం ట్రబుల్స్ పడి ఉండవచ్చు'' ఆలోచిస్తున్నట్లుగా అంది శ్యామల!

''ఎందుకు ఊరికే వాళ్లననుకోవడం ఆంటీ, అంతా వేస్ట్. అసలు ప్రాబ్లం అంతా శ్రీరామ్‌తోనే ఉంది. నీకు తెలుసా ఆంటీ, శ్రీరాం నన్ను కొట్టాడు, ఛ. ఇంక ఎంత మూర్ఖుడో ఆలోచించు! అసలు అతనికి నేనంటే ప్రేమే లేదు!'' కళ్లలో నీళ్లు తిరుగుతుండగా అంది!!

తనలో తాను నవ్వుకుని శ్యామల, మైథిలి భుజం మీద చేయి వేసి దగ్గరగా తనని తీసుకుంది.

''మైథిలి అలా అనకు! ఒక్కసారి బ్రాడ్‌గా ఆలోచించు. శ్రీరాంకి ఒక లాస్ట్ చాన్స్ ఇచ్చి చూడటం బెటరేమో! కానీ నువ్వు పూర్వం మైథిలిలా ప్రవర్తిస్తే మటుకు ఇది వర్కవుట్ కాదు! మనం కొద్దిగా తగ్గి, అతన్ని దగ్గరగా పరిశీలిద్దాం. అతన్ని నెగిటివ్ థింకింగ్‌తో నువ్వు చూడకుండా, అతనేం చేసినా, నా కోసమే, నా మంచి కోసమే అన్న పాజిటివ్ ఆలోచనలో అతన్ని గమినస్తూ, కొన్నాళ్లు అతనితో కలిసి ఉండాలి! ఇదీ ఒక పరీక్ష అనుకో. అందులో అతను మళ్లీ ఫెయిల్ అయినట్టు అనిపిస్తే, నువ్వు పర్మినెంట్‌గా విడిపోవచ్చు! నిన్ను హయ్యర్ ఎడ్యుకేషన్‌కి నాతో పాటు అమెరికా తీసుకుపోతాను. అక్కడ హ్యాపీగా ఉందువు గానీ, లేదా శ్రీరాంలో కొంచెమైనా మార్పు వచ్చిందా, అతని గుండెల్లో గూడు కట్టుకుని చక్కగా కాపురం చేసుకుందువు గానీ, ఏవంటావ్!''

''ఆంటీ, వద్దు ఇది జరిగే పని కాదు. అతను మారడు! అతని సంగతి నీకస్సలు తెలియదు!'' తల తిప్పుతూ అంది!

''దయచేసి 'నో' అనకు మైథిలీ! నా మాట విను. ఆవేశంతో తీసుకున్న నిర్ణయాలు అంత సత్ఫలితాల్ని ఇవ్వవంటారు పెద్దవాళ్లు! కొంచెం కూల్‌గా ఆలోచించు నాన్న రాడు, అమ్మ, నేను ఎవ్వరం కూడా నీతో రాము! నువ్వే వెళ్లి అతనితో మాట్లాడు. నీ లైఫ్‌ని ఎలా గడుపుదామనుకుంటున్నావో అతనికి చెప్పు! అతని మనసులో అభిప్రాయాలు, అతని అభిరుచులు అన్నీ కనుక్కో. ఒక్కసారి అతనికి అవకాశం ఇచ్చి చూడు!''

మైథిలి చుబుకం ఎత్తి ఆమె కళ్లల్లోకి చూస్తూ చెప్పింది శ్యామల. మృదువుగా వినిపిస్తున్న ఆమె మాటలను వింటూ మైథిలి ఆలోచనలో పడింది.

ooo

సాయంత్రం ఆఫీస్ అయ్యాక హెల్మెట్టు తీసుకుని ఇంటికి వెళ్లడానికి బైటికి వస్తుండగా శ్రీరాం క్యాబిన్‌లో ఫోన్ మ్రోగింది!!

''మీకోసం రిసెప్షన్ దగ్గర ఎవరో వెయిట్ చేస్తున్నారు'' అంటూ కిందకు వచ్చిన అతను సోఫాలో కూర్చున్న మైథిలిని చూడగానే చాలా ఆశ్చర్యపోయాడు. ఈ రెండు నెలలకు బాగా చిక్కిపోయినట్టు కనిపించింది శ్రీరాంకి! అంతలోనే తన తల్లిదండ్రులతో తన గొడవలు, మైథిలి ఆగడాలు అన్నీ గుర్తుకువచ్చి వెంటనే కోపం బుస్సున పొంగింది.


''ఎందుకొచ్చావు'' కఠినంగా అన్నాడు !

''మీతో మాట్లాడదామని వచ్చాను శ్రీ!'' నెమ్మదిగా అంది మైథిలి.

''ఇంకా నాతో ఏం మాటలు మిగిలాయి! వెంటనే ఇక్కడ్నుంచి వెళ్లు! ఇప్పటికే నా బతుకంతా నవ్వుల పాలయింది! ఇక ఆఫీసులో కూడానా!'' విసురుగా బైటికి నడిచాడు

## హాలీవుడ్ కాశ్మీరా

**ఆమధ్య బాలీవుడ్‌లో ఐటమ్ గాళ్‌గా తనదైన గుర్తింపు తెచ్చుకుంది కాశ్మీరా షా. కానీ రాఖీ సావంత్ ఆగమనం ఆమెకి పోటీలా తయారైంది. అదలా వుంటే తాజాగా కాశ్మీరా రెండు హాలీవుడ్ సినిమాల్లో నటించే చాన్స్ కొట్టేసింది. దీంతో ఆమె గర్వంగా చూస్తోందిప్పుడు. మరిన్ని హాలీవుడ్ ఆఫర్లని కూడా సొంతం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాను అంటోంది కాశ్మీరా. మల్లికా షెరావత్‌లా మరీ చిన్న చిన్న వేషాలు కావు నావి ఈ సినిమాల్లో అని నొక్కి వక్కాణిస్తోంది.**



శ్రీరాం.

ఆఫీసు వదిలే వేళ కావడంతో అతని కొలీగ్స్ అంతా ఒక్కరొక్కరుగా బయటకు వస్తున్నారు. మైథిలి అతనితో బయటకు రాలేదు. శ్రీరాం బండి స్టార్టు చేశాడు. మైథిలి వెళ్లిపోతే ఫర్వాలేదు. కానీ అలా తను లోపలుండి, నేను వెళ్లిపోతే అందరు ఇంకా ఏవనుకుంటారు. ఛ! అసలు మైథిలి ఆఫీస్‌కి ఎందుకు వచ్చింది!'' కోపంగా మళ్లీ లోపలికి వెళ్లాడు! మైథిలి తన కొలీగ్ మోహనరావుతో మాట్లాడటం కనిపించింది.

''శ్రీరాం! నువ్వు లక్కీరా, మంచి మోడ్రన్ వైఫ్ దొరికింది. అదే చెబుతున్నాను. మైథిలిగారు తను చక్కగా వెహికల్ వేసుకుని అన్ని పనులు హ్యాపీగా చేసుకోగలుగుతున్నారు. అదే నా భార్య అయితే అసలు బయటకు రాదు, ఎవ్వరితో కలవదు. కానీ సిటీలో అలా ఉంటే ఎలారా చెప్పు? ఏ చిన్న వస్తువు కావాలన్నా నేనే తేవాలి! కాస్త అందరితో కలుస్తూ కలుపుకుంటూ పోవాలి మీ మిసెస్‌లాగా, అని ఎంత చెప్పినా వినదే వినదు!'' గలగలా మాట్లాడుతున్న మోహనరావుని చూస్తూ ఇబ్బందిగా నవ్వాడు శ్రీరాం!!

మైథిలి మౌనంగా వింటోంది కానీ ఏం మాట్లాడలేదు.

''రండి క్యాంటీన్‌కు వెళదాం! మైథిలిగారు ఇదే ఫస్టుటైమ్ కదా, మా ఆఫీసుకు రావడం!'' చొరవగా అన్నాడు మోహనరావు!

''అబ్బే వద్దురా! మాకు వేరే షాపింగ్ పని ఉంది రా మైథిలి!'' . అన్నాడు శ్రీరాం కంగారుగా! ఎక్కడ తమ విషయం బయటపడుతోందో అని!!''

''ఓకే, బై, అయితే!'' మోహన్‌రావు వీడ్కోలు చెప్పి వెళ్లిపోయాడు.

''మైథిలి, ఎందుకు ఇలా ఆఫీసుకు రావడం, ఇంకా నా పరువు తీయడానికా, చెప్పు! ఇప్పటికి జరిగింది చాలదా!''

శ్రీరాం మాటలకి మైథిలికి కోపం, బాధ రెండూ కలిగాయి!

''శ్రీరాం! అనవసరంగా మాట్లాడకు! నేను తగ్గి వచ్చానని చులకనగా చూడకు. అందుకే నేను నీ ఆఫీసులో నోరు కూడా విప్పలేదు!'' ఛర్రున అంది!!

''సరే! అయితే ఏమిటి!'' చిరాగ్గా అన్నాడు శ్రీరాం.

''ముందు ఇంటికి వెళదాం! అక్కడ కలిసి మాట్లాడుకుందాం!''

విరక్తిగా నవ్వాడు శ్రీరాం. ''ఎవరింటికి? మీ ఇంటికా? మా ఇంటికా? అసలు మనకు ఇల్లంటూ ఉందా?''

అతని మాటలకు విలవిలలాడింది మైథిలి మనస్సు! శ్రీరాం ఇంటికి వచ్చి తాళాలు తీస్తుంటే ఆశ్చర్యంగా చూసింది మైథిలి, అతనికేసి!

''మన కాపురం, మన అన్యోన్యతా చూసి చాలా ముచ్చటపడి నాన్నగారు వైజాగ్ కావాలని ట్రాన్స్‌ఫర్ చేయించుకుని అమ్మతో కలిసి నెల కిందటే వెళ్లిపోయారు'' ఆవేదనగా అన్నాడు శ్రీరాం!!

లోపలికి వెళ్లగానే ''కూర్చో'' అంటూ.

''నా భార్యకు కూర్చో అని చెప్పాల్సిన దుస్థితిలో నా బతుకు ఉంది. వెళ్లేటప్పుడు అమ్మ దుఃఖానికి అంతే లేదు. ఉన్నది నేను ఒక్క కొడుకుని, వాళ్ల ఆలనాపాలనా చూడాల్సిన బాధ్యత నాకు లేదా? నీకు నేనేం లోటు చేశాను చెప్పు? ఏమైనా కష్టాలు పెట్టానా, అమ్మ నీచేత ఏవైనా చాకిరీ చేయించిందా, బరువు పనులు చెప్పిందా?''

''ఎంతసేపు నా స్వాతంత్ర్యం, నా స్వేచ్ఛ అంటావు. అసలు స్వాతంత్ర్యం ఎక్కడ్నుంచి వస్తుంది? మన జీవితంలోంచి, మనం పీల్చే గాలిలోంచి, మన చుట్టుపక్కల మనం క్రియేట్ చేసుకునే వాతావరణం లోంచి వస్తుంది! స్వేచ్ఛ ఎక్కడ్నుంచో గాలిలో పుట్టదు. మన ప్రేమలోంచి, అభిమానం లోంచి, ఇచ్చిపుచ్చుకునే ధోరణిలోంచి తెలియకుండానే అది ఉద్భవిస్తుంది. మన జీవితాలని ఆహ్లాదంగా మార్చుకోవడం అన్నది మన చేతుల్లోనే ఉంది! అది నీకు అర్థం కాదు!'' నిస్పృహగా అన్నాడు.

''ఎంత చెప్పినా, నేనేం చేయాలో, నిన్ను ఎలా మార్చాలో, అర్థం కాక నేను చాలా చాలా నలిగిపోయాను. కానీ ఒక్కటి, నేను ఒప్పుకుంటాను, నీ మీద చేయెత్తడం నేను చేసిన చాలా నీచమైన పని. చాలా బలహీనమైన క్షణాలవి! అందుకు నన్ను ఎప్పటికి నేను క్షమించుకోలేను! నిన్ను క్షమించమని అడగను లేను!''

అంతవరకు వింటున్నదల్లా మైథిలి ఇంక ఆగలేకపోయింది.

శ్రీరాం నోటిని తన చేతులతో మూసి-

''వద్దు, అలా అనవద్దు. నేను ఇప్పటివరకు ఎంత నరకం అనుభవించానో నీకు తెలియదు. నీ మనసులో భావాలు ఇలా ఎప్పుడయినా నోటితో బయటకు చెప్పావా, నేను ఓ మనిషిని, నాకు కొన్ని కోరికలు ఉంటాయని ఏమైనా గుర్తించావా, ఎంతసేపు మీ వాళ్లని సపోర్టు చేస్తూ, నాకు ట్రీట్‌మెంట్ ఇవ్వాలని చూడటమే కానీ అసలు సమస్యకు మూల కారణం ఏమిటో తెలుసా 'నీ మౌనం'!

ఇలా రోజూ నువ్వు మాట్లాడలేకపోవటం వల్లే మనం ఇవాళ రోడ్డున పడాల్సి వచ్చింది. మన ఇద్దరం ఒక మాట మీద ఉంటే, వందమంది రకరకాలుగా మాట్లాడినా బాధేమీ అనిపించదు! ప్రేమంటూ, అసలు మనసులో ఉంటే దానికి ఇరుపక్కలా సహనం, త్యాగం జంటగా తోడు ఉంటాయి. వాటి సహాయంతో ఎవరైనా జీవితాన్ని చక్కగా చక్కదిద్దుకోవచ్చు! కానీ అసలు, నీకు ప్రేమను ఎక్స్‌ప్రెస్ చేయడమే తెలియదు!'' జలజలా కారిపోతున్న కన్నీటిని తుడుచుకుంటూ ఉక్రోషంగా అంది మైథిలి!

''శ్రీ! మీ అమ్మా, నాన్న అంటే నాకేం ద్వేషం లేదు. అది నువ్వు గ్రహించుకుంటే చాలు. నిజానికి నాకు చాలా బాధగా ఉంది, వాళ్లు ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్లారని వింటుంటే! అలాగే వాళ్లు వెళ్లారని తెలిసి నేను వచ్చానని మటుకు నువ్వు అపోహపడకు! వాళ్లు వెళ్లిపోయారని నిజంగానే నాకు తెలియదు!'' కళ్లల్లో నీళ్లు తుడుచుకుంటూ సోఫాలో కూలపడింది మైథిలి.

''మైథిలి! నేనూ అంతా కరెక్ట్‌గా చేశానని అనడం లేదు! కొన్ని పొరపాట్లు చేశాను, ఒప్పుకుంటాను!'' అని ఆమె కళ్లల్లోకి చూస్తూ అన్నాడు శ్రీరాం, భుజం మీద చేయి వేసి!

అతని స్పర్శలోని మాధుర్యానికి, కంఠంలోని మృదుత్వానికి, కళ్లలోంచి కురుస్తున్న ప్రేమామృతానికి, కరిగిపోతున్న అనుభూతితో అతన్ని గట్టిగా హత్తుకుపోయింది మైథిలి.

''ఎందుకిలా అయ్యింది? మన జీవితాలే ఇలా ఎందుకయ్యాయి? శ్రీరాం నన్నెందుకిలా ఇన్నాళ్లు వదిలేశావు.. ఇలా ఒంటరిగా!'' అంటూ!!

''నదులన్నీ చివరికి చేరాల్సింది సముద్రపు కౌగిలికే. సీతమ్మవారికి ఎన్ని అవరోధాలు వచ్చినా చివరకి చేరింది శ్రీరాముడి సన్నిధికే! అలాగే మనమూ! మనిద్దరము ఎప్పటికి ఒకటే మైథిలి! ఎన్నటికి వేరు కాదు. మధ్యలో వచ్చినవి చిన్న మబ్బులు, అవి చెదిరిపోయాయిగా, మనం ఇక నుంచి ఒకటే మాట, ఒకటే బాట సరేనా!!'' మైథిలిని రెండు చేతులతో చుట్టేస్తూ అన్నాడు శ్రీరాం, తేలికైన మనస్సుతో.

ooo

నాలుగు నెలల తరువాత పండుగకి వచ్చిన రాజ్యలక్ష్మి, గోపాలరావు, వాళ్ల కాపురాన్ని, వాళ్ల మధ్య అన్యోన్యతను చూసి చాలా మురిసిపోయారు.

మైథిలి తల్లిదండ్రులు వాళ్లింటికి అందర్నీ భోజనానికి పిలిచారు. ఎరుపెక్కిన గులాబీ చెక్కిళ్లతో, విరిసిన మల్లెల నవ్వులతో మైథిలి ఆనందంగా ఉంది శ్రీరాంతో తుళ్లింతలతో!

''ఆంటీ! నువ్వే నాకు ఈ కొత్త జీవితాన్ని ఇచ్చావు. లేకపోతే నా మూర్ఖత్వంతో ఎంతో ఆనందాన్ని కోల్పోయేదాన్ని నేను'' వీడ్కోలులో అంది మైథిలి శ్యామలతో, కృతజ్ఞతగా!

శ్యామల సంతోషంగా నవ్వింది.

''అత్తయ్యా, మావయ్యా, మీరూ ఇక్కడికే వచ్చేయండి. మనం అందరం గతాన్ని మరచిపోయి ఇక నుంచి కలిసే ఉందాం'' అంది మైథిలి.

తనని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంటూ, ''తప్పకుండా తల్లీ! నువ్వు మాకు మనవణ్ని ఇస్తే, కాలక్షేపం చేసుకుంటూ మీ దగ్గరే ఎప్పటికి ఉండిపోతాం! సరేనా!'' అంది రాజ్యలక్ష్మి!

అత్తగారి మాటలకు సిగ్గుల మొగ్గయింది మైథిలి.

శ్రీరాం మైథిలి భుజం చుట్టూ చేయి వేసి, ''ఓకే అమ్మా, త్వరలోనే నీ కోరిక తీరుస్తాము!'' అంటూ భార్య వంక చిలిపిగా చూశాడు!